క్లుప్తంగా

జూనియర్ సివిల్ జడ్జిగా లీలా శ్యాంసుందరి



జడ్జి లీలా శ్యాంసుందరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

సింగరాయకొండ: మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు గౌరవ న్యాయమూర్తిగా వి.లీలాశ్యాంసుందరి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరగా పరిష్కారమై డబ్బులు, సమయం ఆదా అవుతుందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సింగరాయకొండ బార్ అసోసియేషన్ సభ్యులు జడ్జికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పొలానికి పాసుపుస్తకం ఇవ్వాలని వినతి

సింగరాయకొండ: మండలంలోని కనుమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో తనకు హక్కు గల 2.53 ఎకరాల స్థలానికి పాసుపుస్తకం ఇవ్వాలని రైతు మలినేని వెంకటేశ్వర్లు రెవెన్యూ అధికారులను వేడుకున్నారు. సోమవారం ఒంగోలులో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి వినతి పత్రం అందించారు. గత ఒకటిన్నర సంవత్సర కాలంగా పాసు పుస్తకం కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని, రెండుసార్లు మంత్రి స్వామి చెప్పినా ప్రయోజనం లేదని ఆరోపించారు. చివరకు కలెక్టరు ముందే తన పాసు పుస్తకాన్ని చించే ప్రయత్నం చేశారు. దీనిపై స్పందించిన కలెక్టరు తమీమ్ అన్సారియా వెంటనే సమస్య పరిష్కరించాలని స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

గురవారెడ్డి మృతి తీరని లోటు



గురవారెడ్డికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పామూరు: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు పోలు గురవారెడ్డి (68) మృతి పార్టీకి తీరని లోటని పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన పోలు గురవారెడ్డి ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. ఈ సందర్భంగా మంగళవారం మృతుడి నివాసానికి వెళ్లిన పార్టీ మండల అధ్యక్షుడు హుసేన్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డిలు గురవారెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు పోలు వెంకటరెడ్డి, బాలురెడ్డిలను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో కోట వెంకటకృష్ణారెడ్డి, చిన్నావుల మాల్యాద్రి, ఎస్.శేషిరెడ్డి, సోమిరెడ్డి సురేష్ ఉన్నారు.


హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకోవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న సత్యవతి

టంగుటూరు: హెచ్ఐవీ, ఎయిడ్స్, డ్రగ్స్‌పై అవగాహన పెంచుకోవాలని లింక్ వర్కర్ సత్యవతి సూచించారు. హెచ్ఐవీ, ఎయిడ్స్, డ్రగ్స్‌పై మంగళవారం మండలంలోని జమ్ములపాలెం హైస్కూల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. హెచ్ఎం సలీం, రాంబాబు, ఉపాధ్యాయులు, హాస్పిటల్ సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యాకమిటీ చైర్మన్, సూపర్‌వైజర్ కె.వినయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్ఎం

సీఎస్‌పురం (పామూరు): ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని జెడ్పీహెచ్ఎస్ అంబవరం హెచ్ఎం షేక్ షరీఫ్ అన్నారు. పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఇటీవల బదిలీపై ఇతర మండలాలకు వెళ్లిన హెచ్ఎం హనుమంతరావు, ఉపాధ్యాయులు భాస్కర్, రోహిణి, పూర్ణిమలను ప్రస్తుత హెచ్ఎం, ఉపాధ్యాయులు, సర్పంచ్ ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి వారి కృషిని కొనియాడారు. సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల, కమ్మనేని వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదాత పోరుతో హోరెత్తిన కనిగిరి

● పోలీసులు ఆంక్షలు పెట్టినా తరలి వచ్చిన రైతులు

కనిగిరి రూరల్: అన్నదాత పోరును అడ్డుకునేందుకు ఎస్సైలు, సీఐలు, డీఎస్పీలు మోహరించినా రైతులు ఆగలేదు. స్థానిక పామూరు రోడ్డులో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ ఇంటి వద్దకు భారీగా చేరారు. ర్యాలీ ప్రారంభ పాయింట్‌లో జనం కూడకుండా పోలీస్‌లు చర్యలు తీసుకున్నారు. ప్రతి 20 అడుగులకు పోలీసులను ఉంచారు. ఒక పాయింట్ వద్ద ముగ్గురు ఎస్సైలు, ఒక సీఐ, ఇలా పోలీస్ నిఘా ఏర్పాటు చేసినా జనం ఆగలేదు. వైఎస్సార్ సీపీ నేతలు రాగానే రైతులు బారులు తీరారు.

ప్రభుత్వం తీరుపై విమర్శలు

ప్రశాంత వాతావరణంలో రైతు సమస్యలపై ప్రతిపక్ష పార్టీ నేతలు నిరసన తెలిపేందుకు చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమంపై ప్రభుత్వం విధించిన ఆంక్షలపై ప్రజల్లో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. రైతులు తమ గోడును విన్నవించేందుకు చేపట్టిన కార్యక్రమం విఫలం చేసేందుకు పోలీసులు సర్వశక్తులూ ఒడ్డినా జనం భారీగానే వచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మూడమంచు వెంకటేశ్వర్లు, ఆర్.మాణిక్యరావు, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, కాకర్ల వెకటేశ్వర్లు, పోలు జయరాంరెడ్డి, కల్లూరి రామిరెడ్డి, బాలయ్య చౌదరి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, భువనగిరి వెంకటయ్య, గంగసాని హుస్సేన్‌రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, ఎస్కే గయాజ్, తూము వెంకట కృష్ణారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, రహీం బాషా, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, ముల్లంగి శ్రీహరిరెడ్డి, నాగమణి, గూడూరి అబ్రహం లింకన్, సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, బాల మాలకొండారెడ్డి, కస్తాల బాలాజీ, దేవరాజ్, నక్కా రామకృష్ణ, దాసరి మురళి, రామనబోయిన శ్రీను, పచ్చవ వెంకటేశ్వర్లు చౌదరి, గుంటూరు వెంకటేశ్వర్లు చౌదరి, జిలానీ, సందాని, రహిమాన్, నాగమణి, షకీలా, భాను, సుస్మిత కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైతులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం

సీఎస్‌పురం (పామూరు): రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులను దగా చేస్తోందని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికాల గురవయ్య అన్నారు. కనిగిరిలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అధ్యక్షతన మంగళవారం తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి ఆదేశాలతో రైతులు, పార్టీ శ్రేణులు అన్ని పంచాయతీల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు పెట్టుబడిసాయం మొదలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఏవీ సకాలంలో అందించకపోవడంతో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. తరలి వెళ్లిన వారిలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికాల గురవయ్య ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మన్నేపల్లి పెద్దన్న, చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి, బొట్లా చిరంజీవి, యంబడి ప్రవీణ్, బసివి చంద్రశేఖర్, సిద్దు వెంకటరెడ్డి, వాడా లక్ష్మీరెడ్డి, ఎం.అటేలయ్య, డాక్టర్ షేక్ గౌస్, సంగిశెట్టి వాసు, అంబాల శేఖర్‌రెడ్డి, మధు, నారాయణ, వెంకటరెడ్డి, పులి రామిరెడ్డి, అన్నెబోయిన గురురాజ ఉన్నారు.

పామూరు: రైతులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వానికి భంగపాటు తప్పదని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీపీ, వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా విభాగం జోనల్ ప్రెసిడెంట్ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. కనిగిరిలో మంగళవారం జరిగిన రైతుపోబాట కార్యక్రమానికి మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు, భరోసా ఇవ్వక సాగుకు మోకాలడ్డుతోందన్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. రైతులకు కావాల్సిన యూరియాను అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నాడు ఆర్‌బీకేల ద్వారా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రైతులకు అన్ని సకాలంలో అందజేసి ఆదుకుందన్నారు. కార్యక్రమంలో కల్లూరి రామిరెడ్డి, వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, కో ఆప్షన్ షేక్ నాయబ్ రసూల్, పార్టీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, షేక్ గయాజ్, తుపాకుల ఆంజనేయులు, పందిటి వెంకటలక్ష్మి, షేక్ జమీలాబేగం, శ్రీరాం శ్రీను, మూలె కోటిరెడ్డి, గాజులపల్లి బాబు, పావులూరి ఆదినారాయణ, బోయళ్ల మల్లికార్జునరెడ్డి, కోడూరి రామసుబ్బారెడ్డి, ఎలికా అచ్చయ్య, జె.గోవిందయ్య, మన్నం మాధవరావు, కరణం వెంకట్రావు, పాలేటి ప్రేమ్‌కుమార్, కోటపాటి మాలకొండయ్య, తాతిరెడ్డి రాజశేఖర్, రవి, నీరుకట్టు కొండలరావు, పైడాల వెంకటరెడ్డి, బీవీ రెడ్డి, పోలంరెడ్డి రమణారెడ్డి, బారా షరీఫ్, జె.ప్రహ్లాద, ఆవుల రామకృష్ణ, కసిరెడ్డి శ్రీనివాస రెడ్డి, పోతుల రమేష్, కె.శివరామిరెడ్డి పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: కనిగిరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అన్నదాత పోరు బాట కార్యక్రమానికి మండలం నుంచి భారీగా తరలి వెళ్లారు. మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం మలరామిరెడ్డి ఆధ్వర్యంలో రైతులు భారీగా కనిగిరి వెళ్లారు. కనిగిరి వెళ్లిన వారిలో ఎంపీపీ గాయం సావిత్రి, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాద్, ఎంపీటీసీలు సూరిశెట్టి నారాయణస్వామి, రుద్రపాటి రాజు, టి.తిరుపతరెడ్డి, సర్పంచ్ కత్తి రాజారావు, గ్రామ కమిటీల అధ్యక్షులు కస్తాల బాలజీ, పల్లపోలు శ్రీనివాసులరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్ష, కార్యదర్శు మద్ది తిరుపతయ్య, కె.వెంకటకాశయ్య, కానిపాక నారాయణ, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ మౌలాలి, వైస్ సర్పంచ్ ఇట్టెం కృష్ణ, ఎస్సీ నాయకులు ఎం.వెలుగొండయ్య, మత్తయ్య, మండల స్థాయి నాయకులు ఎం.తిరుపతయ్య, నరేంద్రరెడ్డి, కొదమల బెంజి, చెన్నయ్య, అనంతరెడ్డి, జుటిక భాస్కర్, కె.చెన్నయ్య ఎం.తిరుపతయ్య, రామిరెడ్డి, సుందరం, కోటపాటి మోహన్‌రెడ్డి, చిట్యాల నాగార్జున్‌రెడ్డి, కాటంరాజు పాల్గొన్నారు.

పీసీపల్లి: మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి వేలాది సంఖ్యలో అన్నదాత పోరు కార్యక్రమానికి కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపుమేరకు తరలి వెళ్లారు. మండల కన్వీనర్ గోపవరపు బొరారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, అభిమానులు తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో ఎర్రం రెడ్డి మోహన్‌రెడ్డి, శీలం సుదర్శనం, ఉండాలి వెంగల్‌రెడ్డి, పర్చూరు రమేష్, పులి రవి, శ్రీనివాస్ యాదవ్, చీమల బ్రహ్మారెడ్డి, రమణారెడ్డి, గాలి నాగేశ్వరావు, బండారు కృష్ణ, నర్సారెడ్డి ఉన్నారు.



కనిగిరిలో మాట్లాడుతున్న దద్దాల, పక్కన వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి



రైతులు, ప్రజలను అడ్డుకుంటున్న పోలీసులు



సీఎస్‌పురం నుంచి రైతు పోరుకు తరలిన రైతులు



పామూరు నుండి రైతు పోరుకు తరలుతున్న రైతులు

అన్నదాత పోరుకు పోటెత్తిన నాయకులు

● కొండపి నియోజకవర్గం నుంచి భారీగా ఒంగోలు తరలి వెళ్లిన వైఎస్సార్ సీపీ శ్రేణులు, రైతులు

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయాల వద్ద చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి కొండపి నియోజకవర్గం నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున ఒంగోలు ఆర్డీవో కార్యాలయం వద్దకు తరలివెళ్లారు. పార్టీ పీఏసీ సభ్యుడు, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో మొదట స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఒంగోలు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎరువులు, విత్తనాల మొదలు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందక అన్నదాతలు ఆందోళనలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. చివరకు పచ్చిరొట్ట ఎరువులు కూడా సక్రమంగా సరఫరా చేయడంలేదన్నారు. ఇంతకన్నా దారుణం ఇంకేమైనా ఉంటుందా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ మెడలు వంచి రైతులకు ఎరువులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు వైఎస్సార్ సీపీ నడుం బిగించిందన్నారు. అందులో భాగంగానే అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒంగోలు తరలిన వారిలో వైఎస్సార్ సీపీ సింగరాయకొండ మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు, నాయకులు చొప్పర వెంకన్న, పఠాన్ రియాజ్, రాపూరి ప్రభావతి, షేక్ సుల్తాన్, కనపర్తి గోవిందమ్మ, యనమల మాధవి, గాదంశెట్టి గుప్తా, చుక్కా కిరణ్‌కుమార్, కోమిట్ల వెంకారెడ్డి, సోమిశెట్టి సురేష్, షేక్ నౌషాద్, సయ్యద్ ఆబిద్‌అలీ, షేక్ అల్లాభక్షు, షేక్ పటేల్, షేక్ కరీం, షేక్ అల్లా, గోళ్లమూడి అశోక్‌రెడ్డి, బల్లెల ప్రభాకరరెడ్డి, కేశవరపు కృష్ణారెడ్డి, పాల్, షేక్ అబ్దుల్లా, దాసు శ్రీనివాసరావు, నాగార్జునరెడ్డి, భాను, మాదాల శంకర్, దాసరి శేషయ్య, వాయిల పున్నయ్య, వాయిల తాతయ్య, షేక్ రహీమ్, షేక్ సుల్తాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



సింగరాయకొండ నుంచి అన్నదాత పోరుకు ఒంగోలు తరలి వెళ్తున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు

కూటమి రాగానే రైతులకు కష్టాలు...

కొండపి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు కష్టాలు మొదలయ్యాయని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు అన్నారు. ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో తలపెట్టిన అన్నదాత పోరులో పాల్గొనేందుకు మండలం నుంచి భారీగా వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం ఒంగోలులో ఆర్డీవో కార్యాలయం వద్దకు తరలివెళ్లారు. ముందుగా కొండపిలో కోటేశ్వర రావు మాట్లాడుతూ రైతులు యూరియా కోసం అల్లాడుతుంటే ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. గంటల తరబడి క్యూ లైన్లో నిలబడినా ఒక బస్తా ఎరువు కూడా దొరకడం లేదని మండిపడ్డారు. అనంతరం ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమానికి మండలంలోని నాయకులు, రైతులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో జెడ్పీటీసీ మారెడ్డి అరుణ వెంకటాద్రిరెడ్డి, సీనియర్ నాయకులు గొట్టిపాటి మురళి, వెంకటేశ్వరరెడ్డి, మండవ మాలకొండయ్య, యామవరపు వీరవసంతరావు, ఆళ్ల శ్రీనివాసరెడ్డి, దివి శ్రీనివాసరావు, విజయరామరాజు, సుబ్బయ్య, సుల్తాన్, నజీర్, రమణారెడ్డి, శేఖర్‌రెడ్డి, చిన్నబ్బి, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు మండలం నుంచి...

పొన్నలూరు: పొన్నలూరు మండలం నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా ఒంగోలు తరలివెళ్లారు. పార్టీ మండల కన్వీనర్ దుద్దుగుంట, మల్లికార్జున రెడ్డి, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుంచి రైతులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి అన్నదాత పోరు కార్యక్రమంలో పాల్గొన్నారు. వారిలో ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, రాష్ట్ర ఆర్టీఐ విభాగం కార్యదర్శి పిల్లి తిరుపతిరెడ్డి, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి మన్నెం చిన్నవెంకటేశ్వర్లు, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలు కనపర్తి గోవిందమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు గుత్తికొండ కళ్యాణి, వలంటీర్ల విభాగం అధ్యక్షుడు పిల్లిపోగు జీవన్‌కుమార్, గొర్రెపాటి మహేష్, పచ్చవ వంశీకృష్ణ, గొల్లపూడి మందయ్య, తదితరులు ఉన్నారు.

టంగుటూరు మండలం నుంచి...

టంగుటూరు: వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు ఆధ్వర్యంలో టంగుటూరు మండలం నుంచి ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, అభిమానులు ఒంగోలులో జరిగిన అన్నదాత పోరు కార్యక్రమానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో ఏలూరి వంశీ, మేదరమెట్ల భరత్‌రెడ్డి, పేరారి కమలాకర్, మన్నం వెంకయ్య, దేవరపల్లి వరుణ్, కొమ్ము సురేంద్ర, గవదకట్ల వెంకీ, దావులూరి సునీల్, శ్రీపతి విజయ్, యాసిన్, రాములు, దేశీ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు తరలిన మద్దిపూడి మండల నాయకులు...

మద్దిపూడి: ఎరువుల బ్లాక్ మార్కెట్‌కు నిరసనగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఒంగోలు ఆర్డీవో కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన అన్నదాత పోరుకు ఆ పార్టీ మద్దిపూడి మండల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఇనుకొల్లు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని 21 పంచాయతీల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలు వాహనాల్లో ఒంగోలు చేరుకున్నారు.



టంగుటూరు నుంచి వెళ్లిన వైఎస్సార్ సీపీ నాయకులు



పొన్నలూరు : అన్నదాత పోరుకు తరలివెళ్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



కొండపి: పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు క్రీడా పరికరాలు


సీఎస్‌పురం (పామూరు): విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇచ్చి రాణించాలని హెచ్ఎం షేక్ షరీఫ్ అన్నారు. మండలంలోని అంబవరం జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం హెచ్ఎం షరీఫ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు ముప్పాళ్ల తిరిపాల్‌రాజు, బసివి హనుమంతురావు, నరసింహాచార్యులు ఓల్డ్ స్టూడెంట్స్ ఫోరం తరఫున 200 హూప్స్ ఆట పరికరాలు, ఇతర క్రీడా పరికరాలను హెచ్ఎం, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ పాఠశాల విద్యార్థులకు బాసటగా నిలుస్తూ క్రీడాపరికరాలు అందజేయడం కొనియాడదగిందన్నారు. కమ్మనేని వెంకటేశ్వర్లు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్రీడా పరికరాలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

పొన్నలూరు: గ్రామాల్లోని ప్రజలకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని తహసీల్దార్ పుల్లారావు, ఎంపీడీఓ డాక్టర్ సుజాత సూచించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఆరోగ్య సిబ్బందితో వారు మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆరోగ్య పథకాలను సకాలంలో ప్రజలకు అందించాలన్నారు. అలాగే పీహెచ్‌సీలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అన్ని రకాల ఆరోగ్య సర్వేలను పూర్తిచేసి ప్రజల ఆరోగ్య స్థితిగతులను నమోదు చేయాలన్నారు. బాధ్యతగా పనిచేసి ప్రజల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచాలన్నారు.



పొన్నలూరు పీహెచ్‌సీలో ఓపీ రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

కొండపి: ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని ఎస్టీయూ జిల్లా కార్యదర్శి గవిని శివశంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని ముప్పవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షుడు ఆదినారాయణ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న మూడు డీఏలను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు ప్రభాకర్‌రావు, కొండయ్య, రమణయ్య, చంద్రయ్య, ఉపాధ్యాయులు ఎల్వీ ప్రసాద్, చారి, శ్రీదేవి, శ్రీలక్ష్మి, అనూరాధ, రాజ్యలక్ష్మి, జ్వాలాలక్ష్మి పాల్గొన్నారు.

పొగాకు బేళ్లలో అన్య పదార్థాలు లేకుండా చూడాలి

కొండపి: వేలానికి తీసుకొచ్చే పొగాకు బేళ్లలో అన్య పదార్థాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వేలం నిర్వహణ అధికారి సునీల్ కుమార్ సూచించారు. మంగళవారం కొండపి వేలం కేంద్రంలో పొగాకు వేలం సందర్భంగా రైతులకు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన బేళ్లకి అధిక ధర పలుకుతోందన్నారు. పంటల మార్పిడి చేసుకోవాలని, బోర్డ్ అనుమతించిన మేరకే పొగాకు సాగుచేయాలని సూచించారు. రైతులు తమ వద్ద ఉన్న బేళ్ల వివరాలు తెలియజేయాలన్నారు. వేలానికి ఒక రోజు ముందు వచ్చి మార్కెట్ వివరాలు తెలుసుకోవాలని సూచించారు. క్లస్టర్ పరిధిలోని చోడవరం, ముప్పవరం, చిన్న వెంకన్నపాలెం, వెన్నూరు గ్రామాలకు చెందిన రైతులు 669 బేళ్లను వేలానికి తీసుకొచ్చారు. వాటిలో 364 బేళ్లు కొనుగోలవగా, వ్యాపారులు వివిధ కారణాలతో 305 బేళ్లను తిరస్కరించారు. కేజీ పొగాకు గరిష్ట ధర రూ.318, కనిష్ట ధర కేజీ రూ.120, సరాసరి ధర కేజీ రూ.183.86గా నమోదైంది. వేలంలో 16 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు. మంగళవారంతో 11వ రౌండ్ ముగిసిందని, బుధవారం నుంచి 12వ రౌండ్ పొగాకు వేలం ప్రారంభమవుతుందని, రైతులు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు.

అతి తక్కువ పెనాల్టీతో అదనపు పొగాకు కొనుగోలు...

కొండపి: అతి తక్కువ పెనాల్టీతో అదనపు పొగాకు కొనుగోలును నేటి నుంచి ప్రారంభిస్తున్నట్లు కొండపి వేలం కేంద్రం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికంగా పండించిన, అనధికారికంగా పండించిన పొగాకు కొనుగోళ్లకు భారత వాణిజ్య పరిశ్రమల శాఖ అనుమతిచ్చినట్లు తెలిపారు. వారి ఆదేశాల మేరకు బోర్డు అనుమతించిన పరిమితిలో 10 శాతం అధిక ఉత్పత్తికి ఎటువంటి అపరాధ రుసుం లేకుండా సాధారణ చార్జీతో ఒక శాతం, 10 శాతం నుంచి 20 శాతం వరకు సాధారణ సర్వీస్ చార్జ్ ఒక శాతంతో పాటు అదనపు సర్వీస్ చార్జ్ రెండు శాతం, కిలోకి ఒక రూపాయి చొప్పున, 20 శాతం పైన కొనుగోళ్లకు సాధారణ సర్వీస్ చార్జీ ఒక శాతంతో పాటు అదనపు సర్వీస్ శాతం మూడు, కిలోకి ఒక రూపాయి అపరాధ రుసుం ఉంటుందని తెలిపారు. రైతులు పొగాకు బోర్డును సంప్రదించి అధిక పొగాకు విక్రయానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ దరఖాస్తు ఒకసారి మాత్రమే స్వీకరించనున్నట్లు చెప్పారు. రైతులు అధిక పొగాకు ఎంత ఉందో సరిచూసుకుని ఒకేసారి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వాణిజ్య సరళిలో పెంచే పొగాకు నారుమడులకు కచ్చితంగా పొగాకు బోర్డు వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. లేకుంటే పొగాకు బోర్డు చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ కాని పొగాకు నారుమడుల యాజమాన్యాల వద్ద రైతులెవరూ పొగాకు నారు కొనుగోలు చేయరాదని తెలిపారు. 2024-25 సీజన్‌కు ఇప్పటివరకు అనుమతించిన పొగాకు 11.39 మిలియన్ కేజీలు కొనుగోలు చేశామని, వాటి విలువ 277 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. 12 రౌండ్ల వరకు సరాసరి ధర కేజీ రూ.242.83, అత్యధిక ధర కేజీ రూ.318, అత్యల్ప ధర కేజీ రూ.120గా నమోదైందని తెలిపారు.

సీఎం సభకు ఆర్టీసీ బస్సులు

● అవస్థల్లో విద్యార్థులు, మహిళలు

కనిగిరి రూరల్: అనంతపురం జిల్లాలో ఈ నెల 10న జరిగే సీఎం చంద్రబాబు బహిరంగసభకు స్థానిక ఆ పార్టీ నాయకులు జనసమీకరణలో నిమగ్నమై ఉన్నారు. జన సేకరణకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల డిపోల నుంచి ఆర్టీసీ బస్సులు తరలిస్తున్నారు. జిల్లాలోని 5 డిపోల నుంచి సుమారు 150 బస్సులను తీసుకెళ్లినట్లు సమాచారం. అందులో భాగంగా ప్రతి డిపో నుంచి 20 నుంచి 25 బస్సులను అనంతపురం తరలించారు. దీంతో ప్రస్తుతం అనేక పాఠశాలలు, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆర్టీసీ బస్సులకు కొరత ఏర్పడింది. ప్రధానంగా పట్టణానికి దూరంగా ఉండే ఆదర్శ పాఠశాలల విద్యార్థులు, బస్సు సౌకర్యం లేని గ్రామాలకు చెందిన ప్రజలు, మహిళలు పడే అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. 12వ తేదీకి తిరిగి బస్సులు డిపోలకు చేరే అవకాశం ఉండటంతో రెండు రోజులు ప్రయాణికులు అవస్థలు పడనున్నారు. కనీసం మోడల్ స్కూల్స్, కస్తూరిబా పాఠశాలలకు వెళ్లే బస్సులనైనా ఆపకుండా ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.